క్లుప్తంగా

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి


ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద ఏప్రిల్ 3 న నిర్వహించనున్న పెద్దఅడిశర్లపల్లి మండల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోరారు. గురువారం ఆత్మీయ సమ్మేళన ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మరోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఘట్‌నెమళిపురం గ్రామంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాపరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వల్లపురెడ్డి, టీవీఎస్‌రెడ్డి, నర్సింహ, పరమేష్, యాదగిరి, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణయ్య, బొడ్డుపల్లి కృష్ణ తదితరులున్నారు.

నేడు అడవిదేవులపల్లిలో ఆత్మీయ సమ్మేళనం

అడవిదేవులపల్లి: మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని సత్రశాల వద్ద నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కురాకుల చిన రామయ్య కోరారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమ్మేళనానికి ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు హాజరవుతున్నారని తెలిపారు.

వాకింగ్ ట్రాక్ పనుల పరిశీలన


ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకింగ్ ట్రాక్ పనులు పరిశీలిస్తున్న సిద్దార్థ

మిర్యాలగూడ: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ ప్రజలు, వాకర్స్ అసోసియేషన్, క్రీడాకారుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాకింగ్ ట్రాక్ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంట శ్రవణ్‌రెడ్డి, సక్రంనాయక్, శ్రీనివాస్, లచ్చిరెడ్డి, వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉద్యోగ సంఘాల నాయకులు రాముకనాయక్, కృష్ణనాయక్, సక్రు, వెంకన్న, రత్నకుమార్, పాండు, కార్తీక్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కురాకుల చినరామయ్య

అడవిదేవులపల్లి: మండల కేంద్రానికి చెందిన రువ్వా గోపి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కురాకుల చినరామయ్య రూ.10,116 ఆర్థికసాయాన్ని మృతుడి భార్య నందినికి అందజేశారు. కార్యక్రమంలో ఆనంద్, గోపినాథ్, శ్రీను, సుందర్‌రావు, నాగార్జున తదితరులున్నారు.

టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం


సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని అభ్యాస్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బాలాజీ నాయక్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలపై విద్యార్థులకు ఉన్న భయాన్ని వీడాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వంగాల నిరంజన్‌రెడ్డి, డైరెక్టర్ వంగాల పుష్పలత, ప్రిన్సిపాల్ పాండురంగ తదితరులున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం


నిడమనూరు: రాముల వారి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు


హాలియాలో శ్రీసీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్లకు ఎమ్మెల్యే నోముల భగత్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించగా, ముత్యాల తలంబ్రాలను ఆయల చైర్మన్ నాగేండ్ల వెంకట్‌రెడ్డి దంపతులు సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముచ్చా అరుణ్‌కుమార్ వేర్వేరుగా స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

హాలియా: మున్సిపాలిటీ కేంద్రంలోని సీతారామ చంద్రస్వామి ఆలయంలో నిర్వహించిన స్వామివారి కల్యాణంలో ఎమ్మెల్యే నోముల భగత్ సతీసమేతంగా పాల్గొని పట్టువస్త్రాలను సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య దంపతులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, , రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి దంపతులు, ఆలయ చైర్మన్ మోహన్‌రావు, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, యడవెల్లి నరేందర్‌రెడ్డి పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గానీ రాజా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: పట్టణంలోని మెయిన్‌బజార్‌లోని రామాలయం, రెడ్డికాలనీలోని కోదండ రామాలయంతోపాటు ఆయా మండపాల్లో గురువారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భక్తులకు అన్నదానం చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ ఆయా మండపాల్లో జరిగిన స్వామివారి కల్యాణోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని రెడ్డికాలనీలో గల సమ్మిడి వీరారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో గురువారం శ్రీకోదండ రామాలయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్ రవికుమార్–ఉజ్వల దంపతులు స్వామివారికి ఆరు వెండి గ్లాసులు అందజేశారు. ముందుగా స్థానిక ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డిలతో పాటు పలువురు రామాలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. యాద్గార్‌పల్లి గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన శ్రీసీతారామ కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటమ్మ పాల్గొన్నారు.

దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని కోదండ రామాలయం, పాత రామాలయం, ఖిల్లా బజారులోని సీతారామాలయంలో స్వామివారి కల్యాణోత్సవ వేడుకలను ఆయా దేవాలయ కమిటీలు వైభవంగా నిర్వహించాయి. దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

హాలియా: పట్టణంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగిన స్వామి వారి కల్యాణంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి–దీప్తి దంపతులు భక్తులకు ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అనుముల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, వెనిగండ్ల సొసైటీ చైర్మన్ కేవీరామారావు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అల్లి పెద్దిరాజు ఉన్నారు.

గుర్రంపోడు: మండలంలోని పాశంవారిగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీసీతారామ చంద్రస్వామి కల్యాణ మహోత్సవంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను సర్పంచ్ పాశం అలివేలమ్మ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, గుర్రంపోడు సర్పంచ్ మస్రత్ సయ్యద్‌మియా, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రావులపాటి భాస్కర్ పాల్గొన్నారు. అదేవిధంగా మక్కపల్లి, పాల్వాయి, పిట్టలగూడెం, కట్టవారిగూడెం, వద్దిరెడ్డిగూడెం, వట్టికోడు, తానేదార్‌పల్లి తదితర గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు.

పెద్దవూర: మండల వ్యాప్తంగా గురువారం సీతారాముల కల్యాణం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, సర్పంచ్ నడ్డి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మన్నెం రంజిత్‌యాదవ్ పాల్గొన్నారు.

నిడమనూరు: మండలంలోని ఎర్రబెల్లిలో గురువారం నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొన్నారు. ఆయా వేడుకల్లో బీఆర్ఎస్ నేత మన్నెం రంజిత్‌యాదవ్, సర్పంచ్ మమతకోటిరెడ్డి, వెంకన్నయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కేవీ రామారావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరిగిరి శ్రీనివాసరెడ్డి, మధు, శంకర్, మండల కేంద్రంలో మేరెడ్డి వెంకట్రామహల్, డీసీసీబీ డైరెక్టర్ అంజయ్య, చినవీరయ్య తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం: మండల కేంద్రంలోని అడవిదేవులపల్లి రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనుముల పాండమ్మ, త్రిపురారం సర్పంచ్ అనుముల శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస రెడ్డి, మంచికంటి సుధాకర్, పొలిశెట్టి యాదగిరి, అనుముల అనంత రెడ్డి, సురేందర్ రెడ్డి, పాతనబోయిన శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ కెనాల్స్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో, జలాశయతీరంలోని శ్రీరమాసహిత సత్యనారాయణస్వామి ఆలయం, పైలాన్‌కాలనీలోని కోదండ రామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా ఆలయాల చైర్మన్లు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, మేరెడ్డి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని స్థానిక చౌరస్తా వద్ద గల సీతారామ చంద్రమౌళీశ్వర మహా అయ్యప్పస్వామి దేవాలయంలో గురువారం శ్రీ సీతారాముల కల్యాణం కనుల పండువగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, బూడిద వెంకటయ్యయాదవ్, నాయిని కిరణ్‌రెడ్డి, తోటపల్లి శ్రీనివాస్, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, దేవాలయ ప్రధాన కార్యదర్శి బొడిగె బాలరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి: శ్రీరామ నవమిని పురస్కరించుకుని గురువారం వేములపల్లిలోని రామాలయం వద్ద మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఆయా మండపాల వద్ద చేపట్టిన అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పుట్టల చైతన్య, బండి యాదగిరిరెడ్డి, మాలి కాంతారెడ్డి, మాలి సత్తిరెడ్డి, గంజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లి: శ్రీరామనవమిని పురస్కరించుకుని గురువారం కన్నెకల్, గజలాపురం, గోపాలపురం, ఇసుకబావిగూడేల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించారు.

డిండి: శ్రీరామ నవమిని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని శ్రీ చెన్నకేశవ ఆలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని కనుల పండువగా జరిపించారు. వేడుకల్లో గాదే కుమారస్వామి, హైమావతి దంపతులు, పోల వెంకటేష్, రాధిక దంపతులు, సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీటీసీ ఏటి.రాధిక తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి: మండలంలోని అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం, కొత్తనందికొండ, మొల్కచర్ల, బాల్నేపల్లి తదితర గ్రామాల్లో గురువారం శ్రీసీతారామ కల్యాణ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రమావత్ ప్రియాంక, రమావత్ బాలునాయక్, కొత్త మల్రెడ్డి, కూరకుల చిన రామయ్య, మాజీ ఎంపీపీ మంగమ్మ, బండి నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

చింతపల్లి: మండల కేంద్రంతో పాటు మాల్ వెంకటేశ్వరనగర్, కుర్మేడు, గొల్లపల్లి, వెంకటంపేట గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: మండలంలోని అజ్మాపురం గ్రామంలో ఉన్న రామాలయం, గుడిపల్లిలోని కోదండరామాలయం, దుగ్యాల, మల్లాపురంతో పాటు పలు గ్రామాల్లో గురువారం శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


దేవరకొండ శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు


తిరుమలగిరి: స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకువస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్ దంపతులు


దేవరకొండ పట్టణంలోని పాత రామాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తదితరులు


మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో నిర్వహించిన సీతారాముల కల్యాణానికి హాజరైన ఎమ్మెల్యే భాస్కర్‌రావు


గుర్రంపోడు: పాశంవారిగూడెం గ్రామంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి


పెద్దవూరలో పట్టువస్త్రాలను సమర్పిస్తున్న మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ లింగారెడ్డి


డిండి: శ్రీ సీతారాముల కల్యాణం జరిపిస్తున్న భక్తులు


పైలాన్ కాలనీలోని రామాలయంలో సీతారాముల కల్యాణం


కొండమల్లేపల్లిలో ఉత్సవమూర్తుల ఊరేగింపు


మిర్యాలగూడలోని రెడ్డికాలనీలో కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు


పెద్దవూర: సీతారాముల కల్యాణంలో మంగళసూత్రం చూపుతున్న పూజారి


వేములపల్లిలో శ్రీరామనవమి వేడుకల్లో మహిళల కోలాట ప్రదర్శన

ఆర్థికసాయం అందజేత


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న ఆర్యవైశ్యులు

పెద్దవూర: మండల కేంద్రానికి చెందిన గంధం అనురాధ కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతోంది. ప్రస్తుతం వ్యాధి ముదరడంతో కిడ్నీ మార్పిడి చేయాలని వైద్యులు సూచించారు. కిడ్నీ దానం చేయటానికి అనురాధ మాతృమూర్తి సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆపరేషన్ చేయడానికి రూ.20లక్షలు అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో రూ.3లక్షల విరాళాలు సేకరించి గురువారం అనురాధ భర్త ప్రవీణ్‌కు అందజేశారు. ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పోలా సైదులు రూ.50వేలు, నాయకులు గుండా రవీందర్ రూ.50వేలు, మిట్టపల్లి శ్రీనివాస్ రూ.31వేలు, పెట్నకోట కృష్ణయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, చిన్ని బ్రహ్మారావులు ఒక్కొక్కరు రూ.15వేలు, దాస శంకర్, బచ్చు మనోహర్, రేపాల సతీష్, భవనారి వెంకటేశ్వర్లు, కక్కిరేణి విజయభాస్కర్, లకుమారపు గిరిబాబు, బచ్చు కోటేశ్వర్‌రావు, మల్లేశంలు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున, పోలా సతీష్ రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ప్రారంభమైన కంకాళమ్మ జాతర


నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

పెద్దవూర: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో కొలువై ఉన్న గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే కంకాళమ్మ తల్లి జాతర గురువారం ప్రారంభమైంది. భక్తులు దేవతకు బెల్లం, రొట్టెలను, పరమాన్నంను నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం వేకువజామున దేవతకు దున్నపోతులను బలియిచ్చే కార్యక్రమం నిర్వహించనున్నారు.

సీపీఎంలోనే కొనసాగుతా..


సీపీఎంలో చేరుతున్న అంకెపాక సైదులు

వేములపల్లి: మండలంలోని సల్కునూరు గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు, మాజీ ఎంపీటీసీ అంకెపాక సైదులు బుధవారం బీఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిరిగి గురువారం ఉదయం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి సమక్షంలో సీపీఎంలో చేరారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ 22 సంవత్సరాల నుంచి తాను కమ్యూనిస్టు పార్టీలో పనిచేశానని, ఇక మీదట ప్రాణం ఉన్నంతవరకు సీపీఎంలోనే కొనసాగుతానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యుడు రొండి శ్రీనివాస్, మండల నాయకులు పాల్వాయి రాంరెడ్డి, మద్దిరాల సత్యనారాయణరెడ్డి, కోడిరెక్క వెంకన్న, రెమడాల భిక్షం, జెర్రిపోతుల భిక్షం, భూపాల్, చిన్న వెంకటయ్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

రూఫస్ మృతికి పలువురి సంతాపం


రూఫస్ (ఫైల్)

మిర్యాలగూడ: పట్టణంలోని రెడ్డికాలనీలో ఉన్న జ్యోతి స్కూల్ కరస్పాండెంట్ రూఫస్ గురువారం మృతి చెందారు. ఆయన మృతిపట్ల పట్టణంలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు సంతాపం తెలిపారు. శుక్రవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు పేర్కొన్నారు.

హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు సన్మానం


హర్యానా గవర్నర్ దత్తాత్రేయకు స్వాగతం పలుకుతున్న బీజేపీ నాయకులు

కేతేపల్లి : భద్రాచలంలో జరిగిన శ్రీరామనవమి వేడుకలకు హాజరైన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ గురువారం తిరిగి హైదరాబాద్‌కు వెళ్లే క్రమంలో మార్గమధ్యలో కేతేపల్లి వద్ద ఆగారు. ఈసందర్భంగా స్థానిక బీజేపీ నాయకులు దత్తాత్రేయకు సాదరంగా ఆహ్వానం పలికి బొకేలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందిన బీజేపీ జిల్లా నేత అయితగోని అంజయ్యగౌడ్ నివాస గృహానికి వెళ్లి నివాళులర్పించారు. అంజయ్య భార్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు అనితతో పాటు, కుటుంబ సభ్యులను దత్తాత్రేయ పరామర్శించారు. అక్కడే అల్పాహారం చేసిన దత్తాత్రేయ అనంతరం హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జ్ ప్రదీప్‌కుమార్, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా మాజీ అధ్యక్షుడు వీరెళ్ళి చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు మైల నర్సింహ, టి.నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న వసంత నవరాత్రోత్సవాలు


అమ్మవారికి అభిషేకం నిర్వహిస్తున్న మహిళలు

అడవిదేవులపల్లి: వసంత నవరాత్రోత్సవాల్లో భాగంగా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని మహిషాసురమర్దిని అమ్మవారికి గురువారం పంచామృతాభిషేకాలు, కుంకుమ పూజ నిర్వహించారు. వెల్లటూరి రాంమోహన్‌శర్మ ఆధ్వర్యంలో ఈ వేడుకలు కొనసాగుతున్నాయి. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ధాన్యం కేంద్రాలను ప్రారంభించాలి


సమావేశంలో మాట్లాడుతున్న దేవిడ్‌కుమార్

నకిరేకల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లో యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో గురువారం జరిగిన అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే జిల్లాలో వరి కోతలు మొదలయ్యాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జ్వాలా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి, నాయకులు సిలివేరు జానయ్య, ముసుగు సత్తిరెడ్డి, అనంతరెడ్డి, కల్లూరి అయోధ్య, పజ్జూరు ఉపేంద్ర. బూరుగు సత్తయ్య దేవరకొండ జానీ, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

నీరుగారుతున్న ప్లాస్టిక్ నిషేధం!

- మిర్యాలగూడలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం
- నియంత్రణ చర్యలు చేపట్టని అధికారులు

మిర్యాలగూడ టౌన్: పర్యావరణానికి హాని కలిగించే 120 మైక్రాన్ల కంటే తక్కువ కలిగిన ప్లాస్టిక్ కవర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధించాయి. అయితే మిర్యాలగూడ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలు కాకపోవడంతో రోజురోజుకు తగ్గాల్సిన ప్లాస్టిక్ వాడకం మరింతగా పెరిగింది. ప్రభుత్వంతోపాటు, స్వచ్ఛంద సంస్థలు, విద్యావంతులు, పర్యావరణ ప్రేమికులు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ప్లాస్టిక్ వాడకం మాత్రం తగ్గడం లేదు. సరైన నిఘా లేకపోవడం, మొక్కుబడిగా తనిఖీలు నిర్వహిస్తుండడంతో ప్లాస్టిక్ కవర్ల వాడకం విపరీతంగా పెరిగిపోయింది.

బహిరంగ ప్రదేశాల్లోనే ప్లాస్టిక్ వ్యర్థాలు..

బహిరంగ ప్రదేశాలు, రోడ్లపక్కన అక్కడ ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. కూరగాయలు, పండ్లు, సరుకులు, ఇతర తినుబండారాలు విక్రయించే వ్యాపారులు సైతం యథేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లతో కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో భాగంగా ర్యాంకుల కోసం ఆరాటపడుతున్న అధికారులు ప్లాస్టిక్ నిషేధంపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పర్యావరణ ప్రేమికులు పేర్కొంటున్నారు.



ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించాం

పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే ప్లాస్టిక్ విక్రయదారులకు నోటీసులు కూడా జారీ చేశాం. తనిఖీలు చేపడుతున్నాం. ప్లాస్టిక్ సంచులు, గ్లాసులు దొరికితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం. ప్రతివారం మున్సిపల్ సిబ్బందితో ప్లాస్టిక్ దుకాణాలను తనిఖీలు చేయిస్తున్నాం. జరిమానా కూడా విధిస్తున్నాం. పట్టణ వాసులకు పర్యావరణంపై అవగాహన కల్పించేందుకు వార్డుల వారీగా సదస్సులు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాం.

– రవీందర్‌సాగర్, మున్సిపల్ కమిషనర్, మిర్యాలగూడ